# ప్రజల చెంతకు వైద్యం

- త్రిపురారం మండలంలో 8 పల్లె దవాఖానలు
- ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి




అప్పలమ్మగూడెంలోని పల్లె దవాఖాన

త్రిపురారం, అక్టోబర్ 13 : రాష్ట్ర ప్రభుత్వం పల్లె చెంతకు వైద్య సేవలు తీసుకురావాలని పల్లె దవాఖానల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ప్రతి మూడు, నాలుగు గ్రామాలకు ఒక పల్లె దవాఖానను నిర్మించి అందుబాటులోకి తీసుకొచ్చింది. దీంతో ప్రజలు చికిత్స కోసం పట్టణాలకు పోయే బాధ తప్పింది. త్రిపురారం మండలంలోని పలు గ్రామాల్లో పల్లె దవాఖానలు మంజూరు కాగా ఇప్పటికే అప్పలమ్మగూడెంలో ప్రారంభించారు.

## ప్రజారోగ్యంపై ప్రభుత్వం దృష్టి...

గ్రామాల్లో ప్రతి ఏఎన్ఎం సెంటర్ వద్ద వారంలో మూడు రోజులు గర్భిణులు, బాలింతలు, టీబీ పేషెంట్లకు మందులు అందించాల్సి ఉండగా ఇబ్బందులు పడకూడదన్న నేపథ్యంలో ప్రభుత్వం గ్రామాల్లో పల్లె దవాఖానలను ఏర్పాటు చేయడం జరిగింది. గ్రామపంచాయతీల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహిస్తున్న ఏఎన్ఎం సెంటర్లకు ప్రత్యేక డాక్టర్లను నియమించి రోగులను మెరుగైన వైద్య సేవలు అందేలా ఆరోగ్య శాఖ చర్యలు చేపట్టింది.

## మండలంలో 8 పల్లె దవాఖానలు



మాటూరులో నిర్మిస్తున్న పల్లె దవాఖాన

త్రిపురారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో అప్పలమ్మగూడెం పల్లె దవాఖానను ప్రారంభించుకోగా బొర్రాయిపాలెం, మాటూరు గ్రామాల్లో భవనాలు నిర్మిస్తున్నారు. రాగడప, త్రిపురారం, అంజనపల్లి గ్రామాల్లో త్వరలోనే భవనాలు నిర్మించనున్నారు. పెద్దదేవులపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పెద్దదేవులపల్లి, కామారెడ్డిగూడెం, గజలాపురం గ్రామాల్లో పల్లె దవాఖానలు మంజూరైనట్లు వైద్యాధికారులు చెబుతున్నారు.

### ప్రజలకు మెరుగైన వైద్య సేవలు



గ్రామాల్లో పల్లె దవాఖానాలను ఏర్పాటు చేయడం ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించవచ్చు. ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లి ప్రైవేట్ దవాఖానల్లో డబ్బులు వృథా చేయాల్సిన అవసరం ఉండదు.

– రమావత్ శంకర్, డాక్టర్

# కొత్త ఎస్పీ రాహుల్ హెగ్డే

- రాజేంద్రప్రసాద్ స్థానంలో రాక

సూర్యాపేటసిటీ, అక్టోబర్ 13 : సూర్యాపేట జిల్లా నూతన ఎస్పీగా బి.కె.రాహుల్ హెగ్డే నియమితులయ్యారు. ఎన్నికల కమిషన్ చేపట్టిన బదిలీల్లో భాగంగా రెండేండ్లుగా సూర్యాపేట ఎస్పీగా పని చేసిన రాజేంద్రప్రసాద్ బదిలీ అయిన విషయం తెలిసిందే. కర్ణాటకకు చెందిన రాహుల్ హెగ్డే 2014 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన వారు. ఆర్‌వీ కళాశాల నుంచి ఎలక్ట్రికల్ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్‌లో బీటెక్ పూర్తి చేశారు. ఎలాంటి కోచింగ్ లేకుండానే సివిల్స్‌ను క్రాక్ చేసి ఐపీఎస్‌గా ఎంపికయ్యారు. మొదటగా 2015లో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఏటూరు నాగారం అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహించారు. 2018లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీగా విధులు చేపట్టారు. అనంతరం హైదరాబాద్ ట్రాఫిక్ విభాగంలో డిప్యూటీ కమిషనర్‌గా ఫిబ్రవరి 2023 నుంచి పని చేస్తూ ప్రస్తుతం సూర్యాపేట జిల్లా ఎస్పీగా నియమితులయ్యారు.



అన్నారంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

## పోలింగ్ కేంద్రాల్లో వసతులు కల్పించాలి

- ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు

సూర్యాపేట రూరల్, అక్టోబర్ 13 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని వసతులు ఏర్పాటు చేయాలని ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు అధికారులకు సూచించారు. శుక్రవారం మండలంలోని కాసరాబాద్, ఎండ్లపల్లి, రామారం, కేటీ అన్నారం గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను అధికారులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ డీఈ మనోహర్, ఇరిగేషన్ ఏఈ పాండూనాయక్, భరత్‌కుమార్ పాల్గొన్నారు.


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి సుంచు సతీష్, తండ్రి: ముత్తయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతర-ములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామ పంచాయితీ బోర్డు రాఘవపురం, జలాల్‌పురం రెవెన్యూ గ్రామ శివారులో నిర్మించబడిన ఇంటి నెం. 4-183 గల దాని విస్తీర్ణము: 248.88 చ.గ. సరియగు 208.09 చ.మీ. గల స్థలములో కట్టుబడి విస్తీర్ణము: 144.00 అడుగులు (గ్రౌండు ఫ్లోరు) ఆర్.సి.సి. గల ఇల్లు కట్టుబడి వయస్సు 10 సం.లు, నిర్మాణము కలిగిన ఇల్లు ఇంటీరియర్ రెసిడెన్షియల్ ఏరియాలో ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరము: సుంచు ముత్తయ్య గారి ఖాళీ స్థలము, దక్షిణము: స్వర్గం నాగయ్య గారి ఇల్లు, తూర్పు: గోడుగు నాగయ్య గారి ఇల్లు, పడమర: 15 అడుగుల రోడ్డు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117


# ప్రతిభావంతులకు వాలీబాల్‌లో శిక్షణ ఇస్తా

- జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు సుధాకర్‌రెడ్డి
- ఉమ్మడి జిల్లా పాఠశాల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు సుధాకర్‌రెడ్డి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 13 : ప్రతిభావంతులైన వాలీబాల్ క్రీడాకారులకు శిక్షణ ఇచ్చి జాతీయ అంతర్జాతీయ పోటీల్లో రాణించేలా తీర్చిదిద్దుతానని జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు సుధాకర్‌రెడ్డి తెలిపారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 67వ ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి పాఠశాలల వాలీబాల్ టోర్నమెంట్, సెలక్షన్స్-2023ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. క్రీడా కోటాలో కూడా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించవచ్చని తెలిపారు. శాంతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా ప్రతిభావంతులైన క్రీడాకారులకు సూర్యాపేట జిల్లా పోనుగోడు గ్రామంలో వాలీబాల్, కబడ్డీ, అథ్లెటిక్స్‌లో తానే స్వయంగా శిక్షణ ఇవ్వనున్నట్లు చెప్పారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా క్రీడాకారులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అండర్-14, 17 బాల బాలికలకు నిర్వహించిన ఈ పోటీల్లో జిల్లా వ్యాప్తంగా 200ల మంది క్రీడాకారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో పీడీ పి.మల్లేశ్, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ ఆజాంబాబా, గడ్డం వెంకటేశ్వర్లు, పీఈటీలు రవి, సోమయ్య, విశ్వజ్ఞచారి, రామ్మోహనాచారి, మైసయ్య, సీతారామ్‌రెడ్డి, సైదులు, రేణుక, కల్పన, నాగరాణి, లింగయ్య పాల్గొన్నారు.



బతుకమ్మలు పేర్చుతున్న స్పందన డిగ్రీ కళాశాల విద్యార్థినులు

## బతుకమ్మ సంబురాలు

సూర్యాపేటఅర్బన్, అక్టోబర్ 13 : జిల్లా కేంద్రంలోని జయ ఉన్నత పాఠశాలలో విద్యార్థినులు శుక్రవారం బతుకమ్మ సంబురాలను ఘనంగా నిర్వహించారు. వివిధ రకాల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి ఒక్క చోట చేర్చి ఆడి పాడారు. అనంతరం బతుకమ్మలను సమీపంలోని సద్దుల చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్, పాఠశాల డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మ పాల్గొన్నారు.

### స్పందన డిగ్రీ కళాశాలలో..

జిల్లా కేంద్రంలోని స్పందన డిగ్రీ కళాశాలలో విద్యార్థినులు బతుకమ్మ సంబురాలను జరుపుకున్నారు. ప్రిన్సిపల్ సైదారావు, డైరెక్టర్ అచ్యుతరామశర్మ, వేణుగోపాల్‌రావు, నాగిరెడ్డి, అధ్యాపకులు ధన్వంతనాచారి, మల్లేశ్, అశోక్, సైదిరెడ్డి, సాయి, అనీల్, వెంకట్‌రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

## మండల అభివృద్ధికి సహకరించాలి

- ఎంపీపీ స్వర్ణలత

ఆత్మకూర్.ఎస్, అక్టోబర్ 13 : అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపీపీ మర్ల స్వర్ణల తాచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు పలు సమస్యలను సమావేశం దృష్టికి తీసుకురాగా పెండింగ్ పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్ సరఫరాలో ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు నివేదికలను చదివి వినిపించారు. సమావేశంలో తాసీల్దార్ సీహెచ్.కృష్ణయ్య, ఎంపీడీఓ మల్సూర్‌నాయక్, ఎంపీఓ సంజీవ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



జిల్లా కేంద్రంలోని బతుకమ్మ ఘాట్ వద్ద ఏర్పాట్లు


**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి సాయిని యోగానందం, తండ్రి: కోటయ్య గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతర-ములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ సూర్యాపేట, మండల పరిషత్ జాజిరెడ్డిగూడెం, గ్రామ పంచాయితీ బోర్డు అర్వపల్లిలో గల ఇంటి నెం. 5-103 లో ఖాళీ స్థల విస్తీర్ణము: 133.33 చ.గ. సరియగు 111.48 చ.మీ.లలో నిర్మించబడినటువంటి ఇల్లు కట్టుబడి విస్తీర్ణము: 100.00 చ.అడుగులు (ఏ.సి.సి) కలిగి ఉన్న ఇల్లు సూర్యాపేట నుండి జనగాం వెళ్ళు రోడ్డు నందు యుండి ఈ దిగువ హద్దులు కలిగి ఉన్నది. హద్దులు: ఉత్తరం: సాయిని మధు గారి ఇల్లు, దక్షిణం: సూర్యాపేట నుండి జనగాం వెళ్ళు రోడ్డు, తూర్పు: 15 అడుగుల రోడ్డు, పడమర: బండారి విజయ్ గారి ఇల్లు.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117

**బహిరంగ ప్రకటన**

ఇందుమూలముగా నా క్లయింటు M/s. Shriram Finance Ltd., Tirumalagiri Branch వారు ఇచ్చిన బొగొట్టు ప్రకారం యావన్మందికి తెలుపునది ఈ క్రింది షెడ్యూలులో చూపిన స్థిరాస్థి రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని, శ్రీ/శ్రీమతి పరిగెల బక్కమ్మ, భర్త: మహేష్ గారికి ఋణము ఇచ్చుటకు నిర్ణయించుకోన్నాము. కావున సదరు వ్యవహారముకు సంబంధించి, సదరు షెడ్యూలు స్థిరాస్థిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు, చార్జీలు, క్లెయిములు, తనఖాలు, అగ్రిమెంట్సు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్న యెడల నాటి నుండి (7) ఏడు దినములలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాత పూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి అభ్యంతర-ములకు నా క్లయింటు బాధ్యులు కాదు.

**SCHEDULE OF THE PROPERTY**

జిల్లా రిజిస్ట్రారు నల్లగొండ, సబ్ రిజిస్ట్రారు సూర్యాపేట వారి జ్యూరిస్‌డిక్షన్‌లోను, జిల్లా పరిషత్ నల్లగొండ, మండల పరిషత్ తిరుమలగిరి, గ్రామ పంచాయితీ బోర్డు తిరుమలగిరి, రెవిన్యూ గ్రామము తిరుమలగిరి శివారులో సర్వే నెం. 728 లో ప్లాటు నెం. 105 East Part గల దాని విస్తీర్ణము: 81.5 చ.గ. స్థలమునకు సరియగు 68.14 చ.మీ. గల స్థలము 7 వ బ్లాకులో బుడిగజంగాల కాలనీ సమీపంలో ఇంటీరియల్ రెసిడెన్షియల్ ఏరియాలో యుండి ఈ దిగువ హద్దులు కలిగియున్నది. హద్దులు: ఉత్తరము: కందుకూరి సాయిలు వగైరాల భూమి, దక్షిణము: 25 అడుగుల రోడ్డు, తూర్పు: ప్లాటు నెం. 106, పడమర: కొండా మాదవి గారి ప్లాటు నెం. 105 లో భాగం.

Sd/- **NALLELLA SURENDER, NALLELLA SUHAS**
ADVOCATES, H.No. 1-8-489, Haritha Residency, Balasamudram, HNK, Warangal. Cell: 9849365117